## నెల్లూరు ఆవులు... బ్రెజిల్‌కు పాలధారలు

# మరిచిన మనం మేల్కొన్నాం!





(మూడోపేజీ తరువాయి)

ఆవుల జన్యువుల ద్వారా అభివృద్ధి పర్చినవే. కానీ మనకు ముందు చూపు కొరవడడంతో ఒకప్పుడు ప్రపంచంలోనే మేలు జాతి ఆవుల్ని ఎద్దుల్ని సరఫరా చేసిన భారత్ తిరిగి వాటి వీర్యాన్ని భారత్ దిగుమతిం చేసుకుంటోంది. గతేడాది బ్రెజిల్ నుంచి తొలిసారిగా 40 వేల డోసుల ఎద్దుల వీర్యాన్ని భారత్ దిగుమతి చేసుకుంది. 2034 నాటికి దేశీయ డైరీ అవసరాలు 330 మిలియన్ టన్నులకు పెరు గుతాయన్న అంచనాల నేపథ్యంలో ఈ వీర్యం దిగుమతి తప్పనిస రైంది. 2023లో భారత్ 230.60 మిలియన్ టన్నుల పాలను ఉత్పత్తి చేసింది. ఇది గతేడాదికంటే 3.8 శాతం అధికం. అలాగే 2019 నాటి ఉత్పత్తికంటే 22.80 శాతం ఎక్కువ.

### పాల ఉత్పత్తిలో భారత్ టాప్

వాస్తవానికిప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా భారత్ రూపుదిద్దుకుంది. దేశంలో డైరీ పరిశ్రమ 8.9 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తోంది. 2023లో 124.93 బిలియన్ డాలర్లుగా ఉన్న పాడి పరిశ్రమ 2030 నాటికి 227.53 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనాలేస్తున్నారు. ఇప్పటికే ప్రపంచ పాల ఉత్పత్తిలో భారత్ 24శాతం వాటా కలిగుంది. దేశంలో ఇది 8 కోట్ల మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది.

భారత్‌లో పాడి, పంటలను వేరుచేసి చూడలేం. ఈ దేశంలో రెండూ పరస్పర సంబంధం కలిగున్నాయి. ఒకప్పుడు వ్యవసాయంలో ఎద్దులు ప్రధాన పాత్రపోషించేవి. రాన్రాను సాగులో యాంత్రీకరణ పెరిగి నప్పటికీ పాడి ప్రాధాన్యత మాత్రం తగ్గలేదు. ఈ దేశంలో ఇల్లు, భూముల్తో పాటు తమకున్న పశువుల్ని కూడా సంపదగా పరిగణిస్తారు. ఎన్ని ఎక్కువ పశువులుంటే అంత మోతుబరిగా ఇప్పటికీ గ్రామాల్లో రైతుల్ని చూస్తారు. భారతీయులకు పశువులతో ప్రత్యేక అనుబంధం, చనువుంటాయి. రాన్రాను పాడి కూడా కార్పొరే ట్ పరిశ్రమగా రూపుదిద్దుకుంది. దేశీయంగా పెద్దసంఖ్యలో ఇది ఉపాధి అవకాశాల్ని కల్పిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పాడిపరిశ్రమ వృద్ధి రేటు 2 శాతమైతే భారత్‌లో మాత్రం ఇది ఆరుశాతానికి పైగా నమోదౌతోంది. అయితే పాడిపరిశ్రమకు సంబంధించి దేశీయంగా ఎంత అభివృద్ధి సాధిస్తున్నా ఈ ఉత్పత్తుల ఎగుమతుల్లో భారత్ వెనుకబడి ఉంది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా పాల ఉత్పత్తుల ఎగుమతుల విలువ 63 బిలియన్ డా లర్లయితే ఇందులో భారత్ ఎగుమతి చేసింది 392 మిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు మాత్రమే. అంటే ప్రపంచ ఎగుమతుల్లో భారత్ వాటా 0.62 శాతం మాత్రమే. రాబోయే 25 ఏళ్ళలో దేశాన్ని అతిపెద్ద పాడి ఎగుమతి దారుగా మార్చాలని కేంద్రం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

ప్రపంచవ్యాప్తంగా అధికంగా ఎగుమతవుతున్న పాల ఉత్పత్తులు బ్రెజిల్, అమెరికా, ఇంగ్లాండ్‌ల నుంచే. ఈ మూడు చోట్లా నెల్లూరు జాతి పశువుల పెంపకాన్ని విప్లవాత్మకంగా చేపట్టారు. ప్రత్యేకంగా వీటి జన్యువుల్ని అభివృద్ధి పర్చి సరికొత్త జాతుల్ని సృష్టించారు. అయితే వీటి మూలాధారాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి. మనం మన జాతుల్ని తగిన రీతిలో అభివృద్ధి చేసుకోలేకపోయాం. మన జాతి పాడిసంపదను బ్రెజిల్ సమర్థ వంతంగా వినియోగించుకుని వాటి వీర్యాన్ని అమ్మడం ద్వారా బిలియన్ డాలర్లు, పాడి ఉత్ప త్తుల ఎగుమ తుల ద్వారా మరికొన్ని బిలియన్ డాలర్లను ఆర్జిస్తోంది. కొన్నేళ్ళ క్రితమే మేల్కొన్న భారత ప్రభుత్వం ఇప్పు డు దేశీయంగా తిరిగి పాల ఉత్పత్తి పెంపునకు అవసరమైన జన్యువుల్తో కూడిన పశు సంతతిని అభివృద్ధి పరుస్తోంది. ఇందుకోసం ఒకప్పుడు భారత్ నుంచి సరఫరా చేసిన మేలు జాతి పశువుల వీర్యాన్ని కొని తెచ్చేందు క్కూడా వెనుకాడ్డం లేదు. ఇదే తరహాలో ముందుకెళ్తే లక్ష్యాల మేరకు రానున్న దశాబ్దం చివరినాటికి అంతర్జాతీయ పాల ఉత్పత్తుల ఎగుమ తుల్లో భారత్ అగ్రగామిగా ఉంటుంది. ఈ దశ సంపద కొన్ని వందల బిలియన్ల డాలర్లకు చేరుకుంటుంది. వీటిపై కొన్ని కోట్లమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# దివ్యాంగులు కోరితే ఇంటివద్దే ఓటు నమోదు

• రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడి

**అమరావతి,ఆంధ్రప్రభ:** హోమ్ ఓటింగ్ కార్యక్రమం ద్వారా దివ్యాంగులు కోరితే ఇంటివద్దే ఓటు నమోదు చేసే అవకాశం కల్పిస్తామని, ఇంటి వద్దే ఓటు హక్కు వినియో గించుకోవాలనుకునే వికలాంగులు బీఎల్ఓ ద్వారా ఆర్వోకు ఫార్మ్ 12 డి సమర్పించాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ఉదయం రాష్ట్రసచివాలయంలో అందరికీ అందుబాటులో ఎన్నికలు రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగామీనా మాట్లా డుతూ దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా 2024 సార్వత్రిక ఎన్నికల ఏర్పా ట్లు చేస్తున్నామని,దివ్యాంగులు అందరికీ ఓటు హక్కు ఉండాలి, వారు సాను కూల వాతావర ణం లో ఓటు వేసేందు కు అన్ని వసతులు ఉండాలి అనే నినా దంతో ఎన్నికల కమిషన్ పని చేస్తోం దన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్దా ర్యాంపులు ఏర్పాటు చేసే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్నారు. ఎక్కువ మంది వికలాంగులు ఉన్న పోలింగ్ స్టేషన్లలో రెడ్ క్రాస్, ఎన్.ఎస్.ఎస్, ఎన్సీసీ వంటి సం స్థల నుంచి ఎంపిక చేసిన వ్యక్తులను వాలంటీర్లుగా నియ మించి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు. దివ్యాంగ ఉద్యోగులు, నిండు గర్భిణీబాలింత ఉద్యోగులకు ఎన్నికల విధులనుంచి మినహా యింపు ఇవ్వనున్నామన్నారు. సమావేశంలో గత ఎన్ని కలలో ఓటు హక్కు వినియో గించు కోవడంలో దివ్యాం గులు ఎదుర్కున్న సమస్యలు, వాటికి ప రిష్కారాలను సూచిం చాలని దివ్యాంగ సంఘాల ప్రతినిధులను కోరారు.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**
**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిట్ నెం.82 టు 86/ఎఇఇ-II/2023-24 తేది: 23-01-2024

రాజంపేట, సిద్ధవటం, టి.సుండుపల్లి మండలములో వివిధ నిధుల క్రింద 5 పనులకు అంచనా మొత్తం రూ. 60.20 లక్షలలకు ఆన్‌లైన్ టెండర్లు పిలువడమైనది. టెండరు షెడ్యూలు డౌన్‌లోడ్ చివరి తేది: 13-02-2024న సా॥4.00గం.ల వరకు స్వీకరించబడును. వివరాలు:www.tender.apeprocurement.gov.in ఫోన్: 9440976011.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, రాజంపేట

Ro.No.12646/CL/Advt/1/1/2021-22, Dt: 30.01.2024



**NELCAST LIMITED**

CIN : L27109AP1982PLC003518

**Regd. Office:** 34, Industrial Estate, Gudur - 524 101. **Tel:** 08624 - 251266.
**Fax:** 08624 - 252066. **Website:** www.nelcast.com **Email:** nelcast@nelcast.com

**31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్ చేయని స్వతంత్ర & ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక**

(₹ లక్షలలో)

| క్ర సం. | వివరాలు | స్వతంత్ర: ముగిసిన 3 నెలలు 31.12.2023 ఆడిట్ చేయనివి | 30.09.2023 ఆడిట్ చేయనివి | 31.12.2022 ఆడిట్ చేయనివి | ముగిసిన 9 నెలలు 31.12.2023 ఆడిట్ చేయనివి | 31.12.2022 ఆడిట్ చేయనివి | ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్ చేసినవి | ఏకీకృత: ముగిసిన 3 నెలలు 31.12.2023 ఆడిట్ చేయనివి | 30.09.2023 ఆడిట్ చేయనివి | 31.12.2022 ఆడిట్ చేయనివి | ముగిసిన 9 నెలలు 31.12.2023 ఆడిట్ చేయనివి | 31.12.2022 ఆడిట్ చేయనివి | ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్ చేసినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 32297.46 | 36263.66 | 33372.85 | 98200.40 | 96494.08 | 128011.84 | 32297.46 | 36263.66 | 33372.85 | 98200.40 | 96494.08 | 128011.84 |
| 2 | నికర లాభం /(నష్టం) (పన్నుకు ముందు మరియు సాధారణ కార్యకలాపాల నుండి) | 1388.25 | 2231.82 | 712.90 | 4541.01 | 3432.48 | 4031.70 | 1388.25 | 2231.82 | 712.90 | 4541.01 | 3432.48 | 4031.70 |
| 3 | పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (సాధారణ కార్యకలాపాలు మరియు అసాధారణమైన అంశాల* నుండి ) | 3117.06 | 2231.82 | 712.90 | 6269.82 | 3432.48 | 4031.70 | 3117.06 | 2231.82 | 712.90 | 6269.82 | 3432.48 | 4031.70 |
| 4 | పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (సాధారణ కార్యకలాపాలు మరియు అసాధారణమైన అంశాల* నుండి ) | 2553.06 | 1663.89 | 533.51 | 4934.58 | 2525.14 | 2973.54 | 2553.06 | 1663.89 | 533.51 | 4934.58 | 2525.14 | 2973.54 |
| 5 | పన్ను తరువాత మొత్తం సమగ్ర లాభం | 2536.77 | 1641.36 | 531.27 | 4885.68 | 2478.00 | 2933.19 | 2536.77 | 1641.36 | 531.27 | 4885.68 | 2478.00 | 2933.19 |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 2/- చొప్పున పూర్తిగా చెల్లించినది) | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 |
| 7 | ఇతర ఈక్విటీ (ఆడిట్ చేసిన ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధంగా) | | | | | | 45100.04 | | | | | | 45100.04 |
| 8 | ప్రతి వాటా ఆర్జనలు రూ. 2/- చొప్పున (త్రైమాసికాల కొరకు ఇపిఎస్ వార్షీకరించబడనిది) బేసిక్ | 2.93 | 1.91 | 0.61 | 5.67 | 2.90 | 3.42 | 2.93 | 1.91 | 0.61 | 5.67 | 2.90 | 3.42 |
| | డైల్యూటెడ్ | 2.93 | 1.91 | 0.61 | 5.67 | 2.90 | 3.42 | 2.93 | 1.91 | 0.61 | 5.67 | 2.90 | 3.42 |

గమనిక :

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) 2015 యొక్క 33వ నిబంధన ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం పైన తెలుపబడినది. త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లు: www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.nelcast.com పై లభించును.

* డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికంలో, సంస్థ యొక్క అసాధారణ అంశాల నుండి అనగా భూమి అమ్మకం పై పన్నుకు ముందు వచ్చిన లాభం 1728.81 లక్షల రూపాయలు

For Nelcast Limited

Place : Chennai
Date : 29.01.2024

P. Deepak
Managing Director


# ప్రకృతి వ్యవసాయంతో వలసలకు బ్రేక్

• బీడు భూములు సారవంతం
• వాతావరణ మార్పులకు దోహదం
• రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం • పర్యటించిన విదేశీ ప్రతినిధి బృందం

**అమరావతి, ఆంధ్రప్రభ:** ఏపీలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానం ఇసుక నేలలు, బీడు భూములను సారవంతం చేయటమే కాకుండా గ్రామీ ణ ప్రాంతాల నుంచి వలసలను తగ్గించటం ద్వారా ప్రపంచ సవాలుగా నిలిచిన వాతావరణ మార్పు యాజమాన్యానికి కూడా దోహదం చేస్తోందని ప్రపం చ బ్యాంక్ సీనియర్ సలహాదారులు నలిన్ కిశోర్ అన్నా రు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ పనులను పరిశీలిం చడానికి వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధి బృందం రెండ వ రోజు మంగళవారం అనంతపురం జిల్లా కూడేరు మండలం లోని చోళ సముద్రం గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించింది. అనంతరం చోళ సము ద్రం గ్రామంలోని ఆర్బీకే (రైతు భరోసా కేంద్రం) లో రైతులు, మహిళా సంఘాల ప్రతిని ధులతో సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ అమలులో మహిళా సంఘాల పాత్రను అడిగి తెలుసుకొన్నారు. రైతులు, మహిళలతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయ అనుభవా లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నలిన్ కిశోర్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ విధానాల వల్ల రైతుల ఆర్థికాభివృద్దే కాకుండా బహుళ ప్రయో జనాలు ఒనగూరుతా యన్నారు. రసాయనాలు వాడకుం డానే బయో డైవర్శిటీ పద్ధతిలో చేసే సాగు విధానాలు, మెళుకువలపై రైతులతో మాట్లాడారు.

# ప్రజలకు మేలు చేయడమే జగన్ విజన్



**అమరావతి,ఆంధ్రప్రభ:** ప్రజలకు మేలు చేయడం జగన్ విజన్ అయితే ప్రజ లకు మేలు చేసే పథకాలపై విషం చిమ్ముతూ కోర్టులకు వెళ్లి ప్రజలకు మేలు జరగకుండా అడ్డుకోవడమే చంద్రబాబు విజన్ అని మంత్రి మేరుగు నాగార్జున ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాదకరమైన విషపురుగని, ప్రజలకు మేలు చేసే పథకాలపై విషం చిమ్మడమే ఆయన నైజమని విమర్శించారు. రా..కదలిరా సభల్లో చంద్రబాబు తనది విజన్, జగన్మోహన్ రెడ్డిది పాయి జన్ అంటూ చేసిన విమర్శల నేపథ్యంలో నాగార్జున మండిపడ్డారు. చంద్రబాబు నాయుడి విజన్ ఆయన చెప్తున్నట్లుగా అంద గొప్పదైతే తాను 14 సంవత్సరాలు సీఎంగా కొనసాగిన కాలంలో తన విజన్ తో చంద్రబాబు ఏ పథకాలను సృష్టిం చారో చెప్పాలని నిలదీసారు.రానున్న ఎన్నికలలో కూడా ప్రజలు మళ్లీ జగన్ కే పట్టం కట్టడం ఖాయమని చెప్పారు. ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తూ నిర్వహిం చిన సిద్ధం సభకు లక్షలాది మంది ప్రజలు తరలిరావడం దీనికి తార్కాణమన్నారు. చంద్రబాబు మోసపూరిత మాటలను ప్రజలను నమ్మరని, రాష్ట్రంలో అన్ని స్థానాల్లో వైసీపీకే పట్టం కడతారని నాగార్జున ధీమా వ్యక్తం చేసారు.

## రోడ్డు ప్రమాదాల క్లెయిమ్‌లపై
# సుప్రీం మార్గదర్శకాలే కీలకం



**అమరావతి,ఆంధ్రప్రభ:** రోడ్డు ప్రమాదాలకు సంబం ధించిన వివిధ క్లెయిమ్‌లను సకాలంలో ఏవిధంగా పరిష్కరించాలనే దానిపై సుప్రీమ్ కోర్టు స్పష్టమైన తీర్పును ఇచ్చిందని, దీనిపై సంబంధిత భాగస్వాములు పూర్తిగాఅవగాహన పెంపొందించుకోవాల్సిన ఆవశ్యత ఉందని ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ శేషసాయి పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయాధికార సేవా సంస్థ ఆధ్వర్యాన రహదారి ప్రమాదాల క్లెయిమ్‌లు పరిష్కారం లో లీగల్ పెర్స్పెక్టివ్, బెస్ట్ ప్రాక్టీసులకు సంబంధించి సుప్రీం కోర్టు గోహార్ మహ్మద్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ, ఇతరుల విషయంలో ఇచ్చిన తీర్పుపై స్టేక్‌హోల్డర్లకు అవగాహన కల్పించేందుకు మంగళవారం కరకట్ట రోడ్డులో చిగురు చిల్డ్రన్స్ విలేజ్‌లో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన జ్యోతి ప్ర జ్వళన చేసి ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల క్లెయిమ్ లకు సంబంధించి సుప్రీం కోర్టు గోహార్ మహమ్మద్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఇతరులపై జారీ చేసిన ఆదేశాలలోని మార్గదర్శకాలపై పోలీస్, రోడ్డు రవాణా సంస్థ, వివిధ బీమా కంపెనీలు, జిల్లా కోర్టుల్లోని పరిపాలనా ధికారులకు అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టెక్నికల్ సెషన్‌లో ఇందుకు సంబంధించిన అంశాలపై పలువురు రిసోర్స్ పర్శన్‌లకు అవగాహన కలిగించారు. మోటారు వాహన ప్రమాద బాధితులకు ఉచిత న్యాయం, సత్వర న్యాయం జరగాలని అన్నారు. గోహార్ మహమ్మద్ జడ్జిమెంట్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులకు ఒక్కొక్కరికి ఒక్కో రకమైన బాధ్యత ఉందని గుర్తు చేశారు.

ఇటీవల జరిగిన చట్ట సవరణలపై అవగాహన పెంచుకోవాలని, పోలీసు, బీమా సంస్థలు, ఆర్టీఓలు సరైన రీతిలో స్పందిస్తే త్వరితగతి కాంపెన్సేషన్ ట్రిమినల్ అందజేయడం వల్ల కేసులో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. సదస్సులో ఏపి లీగల్ సర్వీసెస్ అధారిటీ కార్యదర్శి ఎం.బబిత, ఏపి జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ ఎ.హరి హరనాధ శర్మ, ఎన్ఐసి ఇ-ధార్ ప్రాజెక్టు అధికారి రత్నప్రకాశ్, బజాజ్ అలయెన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ టి.సోమరాజు, ఏపి హైకోర్టు సీనియర్ అడ్వకేట్ బి.నరేశ్, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పోలీస్, రావాణా శాఖల అధికారులు, జిల్లా కోర్టుల పరిపాలనాధికారులు, వివిధ బీమా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**
**శ్రీయుత జిల్లా కలెక్టర్ తిరుపతి వారి కార్యవర్తనములు**

ఆర్.సి.నెం.జి4/240/2024 తేది: 30-01-2024

**ఫారం నెంబర్. 6(ఎ)**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19 సబ్‌రూల్ (1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా భూములకు ప్రజా ప్రయోజనమునకై అనగా తిరుపతి జిల్లా, వెంకటగిరి మండలం, బాలసముద్రం గ్రామపరిధిలో కి.మీ.331.8 నుండి 332.6 వరకు నూతనముగా నిర్మించు నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే బి.జి.లైన్ నిర్మాణం కొరకు భూమి కావలయునని రైల్వే శాఖ, డిప్యూటీ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ (కన్‌స్ట్రక్షన్) వరల్డ్ క్లాసు స్టేషన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్ వారు కోరినందున 2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారీచేయడమైనది.

ఈ భూసేకరణవలన నిర్వాసితులైన కుటుంబము ఏమియు లేవు

జిల్లా కలెక్టరు, తిరుపతి వారు పైన పేర్కొనిన చట్టములోని సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములు వినియోగించి రెవిన్యూ డివిజనల్ అధికారి, గూడూరు వారికి వారి సిబ్బంది మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి శ్రీయుత జిల్లా కలెక్టరు, తిరుపతి / రెవెన్యూ డివిజనల్ అధికారి, గూడూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకము/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టములోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా జిల్లా కలెక్టరు, తిరుపతి/ రెవెన్యూ డివిజనల్ అధికారి, గూడూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

జిల్లా : తిరుపతి మండలం : వెంకటగిరి గ్రామం : బాలసముద్రం

| వరుస నెంబరు | సర్వే నెంబర్ సబ్ డివిజన్ నెంబర్ | మొత్తం విస్తీర్ణం ఎ.సెం | భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెం | భూ స్థితి | సంబంధిత ఆసామి పేరు, పట్టాదారు పేరు మరియు అనుభవదారుని పేరు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 85-4బి1 | 6.02 | 0.66 | పట్టా (మెట్ట) | 1.వయ్యావురు చెంచయ్య తండ్రి యానాదయ్య 2.వయ్యావురు రుక్మాంగదార 3. వయ్యావురు చెంచుకృష్ణయ్య తండ్రి వెంకటసుబ్బయ్య 4. వయ్యావురు రాజగోపాల్ తండ్రి చిన్న పెంచలయ్య | 85-4ఎ | 85-4బి2 | 87 | 85-5 | |
| 2 | 85-5 (సర్వే నెంబర్ 85-2 నుండి విభజించ బడింది) | 4.42 | 0.12 | ఎ.డబ్ల్యు (మెట్ట) | 1.అములూరు కృష్ణయ్య తండ్రి రాధయ్య 2.పైనూరు సుగుణమ్మ 3. పైనూరు ఆదిలక్ష్మి | 86 | 85-2 | 85-4బి1 | 86 | |
| 3 | 86-4 (సర్వే నెంబర్ 86-1 నుండి విభజించ బడింది) | 5.74 | 3.02 | ఎ.డబ్ల్యు (మెట్ట) | తంబిరెడ్డి వనమ్మ భర్త వెంకటరెడ్డి | 86-1 | 86-2, 86-3 | 150-2 | 86-4ఎ, 86-3 | |
| 4 | 86-3 | 1.24 | 1.24 | ఎ.డబ్ల్యు (మెట్ట) | వయ్యావురు లక్ష్మమ్మ భర్త గయ్యప్ప | 86-4 150-2 | 85-4ఎ | 87-4 | 86-2 | |
| 5 | 87-7 (సర్వే నెంబర్ 87-3 నుండి విభజించ బడింది) | 0.80 | 0.01 | ఎ.డబ్ల్యు (మెట్ట) | గట్టం గోపాల్ తండ్రి రామయ్య | 88 | 87-3 | 88 | 87-2 | |
| 6 | 87-4 (సర్వే నెంబర్ 87-1 నుండి విభజించ బడింది) | 4.55 | 3.72 | ఎ.డబ్ల్యు (మెట్ట) | తంబిరెడ్డి వనమ్మ భర్త వెంకురెడ్డి కూకటి సరోజనమ్మ భర్త పాపయ్య | 87-1, 150-2 | 87-2, 87-5 | 88-11, 88-12, 88-3 | 86-4, 150-2, 85-4బి | |
| 7 | 87-6 (సర్వే నెంబర్ 87-2 నుండి విభజించ బడింది) | 1.18 | 0.63 | ఎ.డబ్ల్యు (మెట్ట) | అమ్మమేటి సుబ్బయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 88-12 88-14 | 87-6 | 88-12, 88-4, | 87-4 | |
| 8 | 88-11 (సర్వే నెంబర్ 88-1 నుండి విభజించ బడింది) | 2.24 | 0.71 | ఎ.డబ్ల్యు (మెట్ట) | భీమవరమ్ మునిప్రసాద్ తండ్రి మునెయ్య | 88-1 | 88-12 | 88-1 | 87-4 | |
| 9 | 88-12 (సర్వే నెంబర్ 88-2 నుండి విభజించ బడింది) | 1.89 | 1.81 | ఎ.డబ్ల్యు (మెట్ట) | మోటుపల్లి నాగమ్మ భర్త | 88-11 88-2 | 88-3 | విశ్వనాథ పురం గ్రామం సరిహద్దు | 88-3 | |
| 10 | 88-13 (సర్వే నెంబర్ 88-3 నుండి విభజించ బడింది) | 1.46 | 1.25 | ఎ.డబ్ల్యు (మెట్ట) | వయ్యవూరు మునెమ్మ భర్త గయ్యప్ప | 88-12 | 88-15, 88-4, 88-14 | విశ్వనాథ పురం గ్రామం సరిహద్దు | 87-2 | |
| 11 | 88-14 (సర్వే నెంబర్ 88-4 నుండి విభజించ బడింది) | 1.19 | 0.30 | ఎ.డబ్ల్యు (మెట్ట) | కరకంబాటి పెద్ద చలమయ్య తండ్రి వెంకటసుబ్బయ్య | 88-3 | 88-5 | 88-14 | 87-2 | |
| 12 | 88-15 (సర్వే నెంబర్ 88-4 నుండి విభజించ బడింది) | 1.19 | 0.40 | ఎ.డబ్ల్యు (మెట్ట) | కరకంబాటి పెద్దచలమయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 88-3 | 88-17 | విశ్వనాథ పురం గ్రామం సరిహద్దు | 88-14 | |
| 13 | 88-16 (సర్వే నెంబర్ 88-5 నుండి విభజించ బడింది) | 1.26 | 0.29 | ఎ.డబ్ల్యు (మెట్ట) | కరకంబాటి కాంతమ్మ భర్త పండయ్య | 88-4 | 88-16 | 88-16 | 88-16 | |
| 14 | 88-17 (సర్వే నెంబర్ 88-5 నుండి విభజించ బడింది) | 1.26 | 0.05 | ఎ.డబ్ల్యు (మెట్ట) | కరకంబాటి కాంతమ్మ భర్త పండయ్య | 88-15 | 88-16 | విశ్వనాథ పురం గ్రామం సరిహద్దు | 88-16 | |
| 15 | 88-18 (సర్వే నెంబర్ 88-6 నుండి విభజించ బడింది) | 1.13 | 0.05 | ఎ.డబ్ల్యు (మెట్ట) | కరకంబేటి పెంచలయ్య తండ్రి వేములయ్య | 88-16 | 88-6 | 88-6 | 87 | |
| 16 | 116-4 (సర్వే నెంబర్ 116-1 నుండి విభజించ బడింది) (ఎఫ్ఎల్ఆర్ సర్వే నెం.80 విభజించ బడింది) | 2.62 | 1.58 | ఎ.డబ్ల్యు (మెట్ట) (ఎఫ్ఎల్ ఆర్ వర్గీకరణ గ్రేజింగ్ పోరంబోకు) | చెరుకూరు గురవయ్య తండ్రి పెంచలయ్య | 1-2 | 116-4 | 116-2 116-6 | 1-2 | |
| 17 | 116-5 (సర్వే నెంబర్ 116-2 నుండి విభజించ బడింది) (ఎఫ్ఎల్ఆర్ సర్వే నెం.80 విభజించ బడింది) | 1.93 | 1.17 | ఎ.డబ్ల్యు (మెట్ట) (ఎఫ్ఎల్ ఆర్ వర్గీకరణ గ్రేజింగ్ పోరంబోకు) | చెరుకూరు కళావతి భర్త మునిరాజు | 116-6 | 116-5 | 116-6 | 116-1 | |
| 18 | 116-6 (సర్వే నెంబర్ 116-3 నుండి విభజించ బడింది) (ఎఫ్ఎల్ఆర్ సర్వే నెం.80 నుండి విభజించబడింది) | 6.05 | 5.09 | ఎ.డబ్ల్యు (మెట్ట) (ఎఫ్ఎల్ ఆర్ వర్గీకరణ గ్రేజింగ్ పోరంబోకు) | 1.తంబిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తండ్రి వెంకటస్వామి రెడ్డి 2. చెరుకూరు నారాయణస్వామి తండ్రి వెంకటస్వామిరెడ్డి | 116-3 | 116-7 | 86-4 | 116-5 | |
| 19 | 116-7 (సర్వే నెంబర్ 116-3 నుండి విభజించ బడింది) (ఎఫ్ఎల్ఆర్ సర్వే నెం.80 నుండి విభజించబడింది) | 6.05 | 0.66 | ఎ.డబ్ల్యు (మెట్ట) (ఎఫ్ఎల్ ఆర్ వర్గీకరణ గ్రేజింగ్ పోరంబోకు) | 1.తంబిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తండ్రి వెంకటస్వామి రెడ్డి 2. చెరుకూరు నారాయణస్వామి తండ్రి వెంకటస్వామిరెడ్డి | 116-6 | 117 | 86 | 116-2 | |
| 20 | 150-2 (సర్వే నెంబర్ 150 నుండి విభజించ బడింది) సర్వే నెం.80 నుండి విభజించబడింది) | 26.88 | 0.99 | ఎ.డబ్ల్యు (మెట్ట) (ఎఫ్ఎల్ ఆర్ వర్గీకరణ గ్రేజింగ్ పోరంబోకు) | 1.తంబిరెడ్డి రామ లక్ష్మమ్మ భర్త వెంకటేశ్వరరెడ్డి | 150-1 | 86-3 | 87-1, 150-1 | 86-4 | |
| | | మొత్తము | 23.09 | | | | | | | |

సం/- శ్రీ కె. వెంకటరమణారెడ్డి ఐ.ఎ.ఎస్. జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్, తిరుపతి